# క్రైస్తవ గుణం యొక్క అభ్యాసానికి ఉపోద్ఘాతం

## Introduction to Character Development

వ్యక్తిత్వము, గుణము అనే పదాలు బైబిలులో వాడబడలేదు. వెబ్‌స్టర్ డిక్షనరీ వ్యక్తిత్వాన్ని గూర్చి ఒక నిర్వచనాన్ని తెలియజేస్తుంది. అదేమిటంటే "ఒకని వ్యక్తిగత ప్రవర్తనా ధోరణుల మరియు ఉద్రేక ధోరణుల యొక్క మొత్తము." గుణం అనేది "విశిష్టమైన లక్షణం" గాను మరియు "మానసిక, నైతిక లక్షణాల మిశ్రమం" గాను నిర్వచింపబడింది.

వ్యక్తిత్వము, గుణము అనే పదాలను యేసు కొండ మీద ప్రసంగంలో వాడకపోయినా, ఆయన ప్రసంగ సారాంశం క్రైస్తవ వ్యక్తిత్వాన్ని మరియు క్రైస్తవ గుణాన్ని నిర్వచిస్తుంది. మానవాళిని పాపం నుండి రక్షించటానికి దేవుని శక్తియైయున్న సిలువపై యేసు మరణాన్ని గూర్చి క్రైస్తవ బోధకులు మరియు క్రైస్తవ ఉపదేశకులు చాలా ఎక్కువ మాట్లాడతారు. ఇది సందర్భానుసారంగా వాడబడితే మంచిదే (1 కొరింథీ. 15:1-5). అయినా, క్రొత్త నిబంధనలో ఉన్న జీవ నియమమును గూర్చిన యేసు బోధలను ప్రక్కనపెట్టి చెప్పబడేటప్పుడు, ఇది ఒక తప్పుడు సిద్ధాంతమై వుంటుంది. కొండ మీద యేసు ప్రసంగం క్రొత్త నిబంధనలో ఉన్న జీవ నియమాలను గూర్చే వుంది (హెబ్రీ. 8:10-12; రోమా 8:1-4).

"కృప చేత రక్షింపబడటం" కొరకైన సందర్భం అనేది "క్రియల చేత రక్షింప బడటం" తో గాని లేదా "ఒకని స్వంత పాపక్షమాపణ చేత ఆత్మీయ మరణం నుండి రక్షింపబడటం"తో గాని ఉన్న వ్యత్యాసంలో తరచుగా వాడబడింది. అపొస్తలుడైన పౌలు 1 కొరింథీ. 15:3లో చెప్పినట్లుగా ఇది యేసుక్రీస్తు సువార్తలో మొదటి ప్రాముఖ్యత గల విషయమై వుంది. క్రొత్త జన్మ మరియు విశ్వాసం చేత నీతిమంతులుగా తీర్చబడటం అనే సిద్ధాంతాలు "సమాధానపరచుట" అనే సందర్భంలో మొదటి ప్రాముఖ్యతగలవి. రోమా 5:11; 2 కొరింథీ. 5:16:21. "పరిశుద్ధులుగా నుండుటకు పిలువబడుట" అనే విషయంలో మన సమాధానపరిచే తత్వం క్రైస్తవులకు న్యాయం చేస్తుంది. రోమా 1:7; 5:18; 1 కొరింథీ. 1:2. తరచుగా చెప్పబడినట్లుగా కేవలం ఈ సమాధానపరచే సిద్ధాంతాలు మాత్రమే ఏ వ్యక్తిని నరకం నుండి రక్షించబోవు. పరిశుద్ధతను సమాధనపరచటంలో తాత్పర్యంగా నొక్కి ఒక్కాణించటానికి విఫలమైతే ఇలా జరగవచ్చని చెప్పబడింది.

మన క్రొత్త జన్మ తర్వాత క్రైస్తవులమైన మనకు చాలా ప్రాముఖ్యమైన సంగతి ఏమిటంటే పరిశుద్ధులుగా మారటం అనే యేసు బోధలకు విశ్వాసంతోను పశ్చాత్తాప వైఖరితోను మనల్ని మనం అప్పగించుకోవడమే. మనం "ఇరుకు ద్వారము"న జీవమునకు ప్రవేశించాలి (మత్తయి 7:13,14). నిత్యజీవంలో వలెనె, జీవం యొక్క పునాదిని వేయటం ప్రారంభించాలి (మత్తయి 7:24-27). మనం దేవుని నీతికి దాసులమైయున్నాం (మత్తయి 5:20; రోమా 6:19-23). రెండో భాగంలో మనం అభ్యసించిన యేసు వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకుందాం. ఎనిమిది ఆరోగ్యకరమైన వైఖరులను అభివృద్ధి చేసుకోవడం వలన కలిగే ఫలితంగా మన గుణం బల పరచబడుతుంది. ప్రతి వైఖరికి యేసు చేర్చిన వాగ్దానాన్ని దయచేసి గమనించండి. మన ప్రవర్తన "ఉప్పు మరియు వెలుగు" యొక్క గుణగణాలను సంతరించుకుంటుంది. మన చిత్తము అనేది దేవుని రాజ్యం యొక్క స్వాధీనమందు ఉంటుంది. మన గుర్తింపు దేవుని కుమారులు. ఈ విధంగా యేసు కృప చేతను, యేసు బోధల చేతను మనం దేవుని కోసం ఫలించేవారమైయున్నాం (మత్తయి 7:15-20). లోకంలో ఆదామునందున్న మానవుని పతనమైన స్థితి (degradation) నుండి మనం రక్షించబడ్డాం (ఎఫెసీ. 4:17-19).

మనం యేసును గూర్చి నేర్చుకుని ఆయన సారూప్యంలోనికి మారతాం (రోమా 8:29). యేసు తన తండ్రి చిత్తాన్ని జరిగించాడు. అలాగే మనం అదే విధంగా జరిగించాలి. తీర్పు దినమున యేసు గుర్తించే ప్రజలు వీరే (మత్తయి 7:21-23). ఇది కూడా మనం నరకాగ్ని నుండి రక్షింపబడిన విధానమై వుంది (మార్కు 9:42-50). పాపమరణముల నుండి కృప చేత రక్షింపబడటమనేది ఇప్పటికి మాత్రమే అయితే యేసు వ్యక్తిత్వాన్ని గుణాన్ని మనం ఎంత బాగా లోపల కలిగియుండి "వాటిని చేస్తామో" అనే దాని గూర్చియే తీర్పు ఉంది. మత్తయి 7:24.

3వ భాగంలో ఉన్న మన పాఠాలు ఒక క్రైస్తవుని గుణాన్ని గూర్చి ఉంటాయి. క్రైస్తవ గుణం నైతికమైన ప్రవర్తనను ఫలింపచేస్తుంది. బలమైన గుణం ఉన్న వ్యక్తులను ప్రజలు ప్రశంసిస్తారు. ప్రజలు ప్రవర్తించే శక్తి బలమైన గుణంలో ఇమిడియుంటుంది. ఒక వ్యక్తి యొక్క "చేయడానికున్న చిత్తము" (will to act) కొరకైన బలం అనేది ఆ వ్యక్తి యొక్క సహజమైన పరికరం (instinctive equipment) -మరియు ఇది ఒక నిర్దిష్టమైన అక్కరను తీర్చుకోవడానికి అతడు కోరుకున్న లక్ష్యం, గురి అనే వాటి మధ్య ఉత్పన్నమవుతుంది. అక్కర కొరకైన సంతృప్తిని పొందటానికి ఒక వ్యక్తి గనుక తన సామర్థ్యాలన్నిటిని ఉపయోగించగలిగితే, అతడు బలమైన గుణాన్ని కలిగి యుంటాడు. ఒక వ్యక్తి యొక్క సామర్థ్యాలన్నిటి యొక్క పటిష్టత అనేది బలమైన గుణానికి తాళపు చెవి. మన అక్కరల సంతృప్తిని పొందే మన ప్రయత్నంలో మొదట మనం దేవుని రాజ్యాన్ని ఆయన నీతిని కలిగియుంటే మన గుణాన్ని బలపరచుకుంటామని యేసు సూచించాడు. మన సామర్థ్యాలైన -మన మనస్సు, హృదయం, మనస్సాక్షి మరియు శరీరం అనే వీటన్నిటిని పటిష్టపరచుకోవడానికి దేవుని రాజ్యం మరియు ఆయన నీతి పని చేస్తాయి.

ఒక వ్యక్తి తన స్వాభావిక కోరికలలో ఒక దాని శక్తిని కోల్పోయినప్పుడు అది అతని గుణాన్ని బలహీనపరుస్తుంది. ఉదాహరణకు, ఆహారం మరియు నివాసం కొరకైన వారి అవసరతను

తీర్చుకోవటానికి వారు కోరుకున్న గురి స్నేహితుల కొరకైన వారి అవసరతను వ్యతిరేకించినట్లయితే, బలహీనపరచబడిన గుణం ఫలితమవుతుంది. అంతరంగ పోరాటం (inner conflict) లేస్తుంది. ఇది వారి గుణంలో ఉన్న బలాన్ని తొలగిస్తుంది. బలమైన గుణం అనేది బయటకు కనిపించే ప్రవర్తన యొక్క కార్యం (function) కాదు. ఇది ఒకరు ప్రవర్తించే శక్తిని కలిగియుండేది.

"ఆకాశమును భూమియు గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దానినుండి యొక్క పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను." మత్తయి 5:18. ఈ విధంగా యేసు చెప్పినప్పుడు ఆయన ఉద్దేశమేమైయుందో యూదా శ్రోతలకు మత్తయి 5:21-48లో ఆయన వివరించాడు. కొన్ని సంవత్సరాల తర్వాత సంఘాల కోసం యేసు ప్రసంగాన్ని మత్తయి వ్రాత రూపంలో సిద్ధపరిచాడు. సంఘ సభ్యులు మోషే ధర్మశాస్త్రం విషయంలో మృతి పొందారు. అదే సమయంలో వారి క్రొత్త జన్మలో "దేవుని కొరకు ఫలమును ఫలించునట్లు" పాపము విషయములోను మృతిపొందిరి. రోమా 7:4.

ధర్మశాస్త్రపు విధులను గైకొనటం అంటే తన ఉద్దేశమేమిటో చూపించటానికి బాగా తెలిసిన కొన్ని ఆజ్ఞలను యేసు ఎన్నుకున్నాడు (మత్తయి 5:17; రోమా 2:14; 8:3,4). ఆ విధంగా చేయటాన్ని బట్టి, బలమైన గుణం యొక్క వివిధ కోణాలను (several aspects) ఆయన బోధించాడు. దేవుని కోసం ఫలం ఫలించే నైతికమైన ప్రవర్తనను ఉత్పత్తి చేయటానికి బలమైన గుణం అవసరమై వుంది. బలమైన గుణానికి గొప్ప శత్రువైన కోపం అనే అంశంతో బలమైన గుణంపై యేసు తన ప్రసంగాన్ని ప్రారంభించాడు (మత్తయి 5:21-26).

తర్వాత గుణాన్ని అస్థిరపరిచే ఒక గొప్ప ప్రేరణయైన -దురాశను ఆయన పరిచయం చేసాడు. బలీయమైన అక్కర అయిన -లైంగిక వాంఛను కలిగియున్న ప్రత్యేకమైన దురాశను ఆయన ఎత్తి చూపాడు. ఇది సహజంగా యౌవన దశలో దాని శక్తిని కనుపరుస్తుంది (మత్తయి 5:27-30). సంతృప్తిని గనుక **ధర్మవిరోధమైన మార్గాలలో** (unlawful ways) వెదికితే అది బలమైన గుణం కొరకైన ఇతర కార్యక్రమాలను చెల్లకుండా చేస్తుంది. ధర్మవిరోధమైన మార్గాలు అంటే ఆత్మీయ ఎదుగుదలను వివరించటం కోసం సహజమైన నియమాలు కాని నియమాలతో కూడిన మార్గాలు. దేవుని కుమారునిగా మారటానికి మానవుని ఆత్మ అభివృద్ధి చెందే మార్గం యొక్క పరిస్థితిని క్రొత్త నిబంధన నియమాలు వివరిస్తాయి. ఈ విధమైన నియమం చెప్పేది ఏమిటంటే:

> *అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు చేయదగినవి కావు. అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదుగాని నేను దేనిచేతను లోపరచు కొనబడనొల్లను. 1 కొరింథీ. 6:12.*
>
> *అన్ని విషయములయందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు చేయదగినవి కావు. అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు క్షేమాభివృద్ధి కలుగచేయవు.*
>
> *1 కొరింథీ. 10:23.*

వ్యభిచారాన్ని నొక్కి ఒక్కాణిస్తూ "పరిత్యాగపత్రిక" అనే అంశంతో లైంగిక దురాశ మీద యేసు తన ప్రసంగాన్ని కొనసాగించాడు (మత్తయి 5:31,32). లైంగికత్వాన్ని సంబంధించి దాని కొరకైన దురాశ మరియు యదార్థత మధ్య యేసు పరిత్యజించటాన్ని (divorce) పరిచయం చేసాడు. ప్రజలు నిబంధనలను అతిక్రమించినప్పుడు పరిత్యజించటం జరుగుతుంది. ఒక నిబంధనను అతిక్రమించటం అనేది యదార్థత లోపించటాన్ని చూపిస్తుంది. యదార్థత గుణంలోని భాగం (componant). యదార్థతతో మాట్లాడేవాడు తన భవిష్యత్తు కార్యం గూర్చి మాట్లాడతాడు. వారు చెప్పేదే చేస్తారు. యదార్థపరుడైన వ్యక్తి ప్రమాణాలను చేయాల్సిన అవసరం లేదని యేసు చెప్పాడు (మత్తయి 5:33-37).

చివరిగా, మానవులు బలమైన గుణాన్ని నిర్మించుకునే రెండు భాగాలను యేసు పరిచయం చేసాడు. కొంత మంది బలమైన గుణం అనేది మానవులకు ఆచరణ సాధ్యం కాదని వర్గీకరించారు. యేసు మానవులతో మాట్లాడుచుండగా రెండు సందర్భాలలోను ఆయన చెప్పింది ఆయన తాత్పర్యమని మనం తప్పక తలంచాలి. మొదటి సందర్భంలో "మరొక చెంపను త్రిప్పడం" మరియు "అదనపు మైలు వెళ్ళడం" గూర్చి ఆయన మాట్లాడాడు. మత్తయి 5:38-42. దీనిని ఆయన "మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారి కొరకు ప్రార్థన చేయుడి" అనే దానితో చేర్చాడు. మత్తయి 5:43-48.

మన ఆత్మీయ ఎదుగుదల యొక్క సామర్థ్యాన్ని వివరించటానికి క్రైస్తవులైన మనకు ఆత్మీయ నియమాలు అవసరమైయున్నవి. క్రైస్తవులమైన మనం మన పరిస్థితి యొక్క గురుత్వాకర్షణను (gravity) అర్థం చేసుకోవాల్సి వుంది. కుమారులను మహిమకు తేవడానికి తన కార్యక్రమాన్ని గూర్చి దేవుడు తీవ్రంగా ఆసక్తి కలిగియున్నాడు. పరలోకానికి ఒక ఉచిత ప్రయాణాన్ని ప్రజలకివ్వాలని దేవుడు యేసును పంపించలేదు. యేసు తన పరిచర్య కాలమంతటియందు ఆయన జీవించి బోధించిన సమస్తం సువార్తేనని మనం అర్థం చేసుకోవాలి. ఇది సిలువపై ఒక్కరోజు ఆయన చేసింది మాత్రమే కాదు. మూడవ భాగంలో వివరంగా యేసు బోధించిన గుణాన్ని నిర్మించే పాఠాలను మనం అభ్యసిద్దాం.